మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

జూన్ 12లోగా టీచర్ల ఉద్యోగోన్నతులు

కమాన్‌చౌరస్తా, మే 23 : పాఠశాలలు పునఃప్రారంభమయ్యే జూన్ 12 లోగా ప్రభుత్వం ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు, బదిలీలు చేపడుతుందని టీచర్ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి తెలిపారు. గురువారం పీఆర్టీయూ తెలంగాణ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ముస్కు తిరుపతి రెడ్డి అధ్యక్షతన 2024 విద్యా సంవత్సరంలో 100 శాతం ఫలితాలు సాధించిన హెడ్మాస్టర్లు, 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ 2010 సంవత్సరానికి ముందు నియామకమైన టీచర్ల ప్రమోషన్‌కు టెట్ అవసరం లేదని తెలియజేశారు. జూన్ 12 నాటికి ప్రతి పాఠశాలలో సర్వీస్ వర్కర్‌ను ప్రభుత్వం నియమిస్తుందని చెప్పారు. పీఆర్టీయూ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లాలో 84 పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం 80 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించడం గొప్ప విషయమన్నారు. దీనికి కారణమైన ఉపాధ్యాయుల, ప్రధానోపాధ్యాయుల కృషిని కొనియాడారు. ఇక్కడ పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్ వెంకటేశ్వరరావు, రాష్ట్ర అసోసియేట్ అసోసియేట్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఆనందం, వెంకట నరసింహారెడ్డి, నాయకులు గడిపే సహోదరు, కే శ్రీనివాస్ రెడ్డి, జలపతి, వేముల లక్ష్మీనారాయణ, జీవన్‌రెడ్డి, గునేందర్‌రెడ్డి, హేమలత, ముజీబ్, పవన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

- కలెక్టర్ పమేలా సత్పతి • గంగాధర కొనుగోలు కేంద్రం సందర్శన

గంగాధర, మే 23: అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు ఇబ్బంది పడకుండా త్వరతిగతిన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని కలెక్టర్ నమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం గంగాధర వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంద ర్శించారు. కొనుగోలుకు సిద్ధంగా ఉన్న వడ్ల ను పరిశీలించి రైతులతో మాట్లాడి ఇబ్బం దులు తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, ఎక్కడైనా మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని నిర్వాహకులకు సూచించారు. రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి బ్యాం కు ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమయ్యేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, డీఎం రజినికాంత్, డీఎంవో సురేశ్ రెడ్డి, టీటీఎఫ్‌ఐ కమలేశ్, ఇన్‌చార్జి తహసీల్దార్ వినయ్ తదితరులు ఉన్నారు.

గంగాధర కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాలను పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

అంతా మా ఇష్టం!

హుజూరాబాద్‌లోని డీసీఎంఎస్ షటర్ల సముదాయం

- డీసీఎంఎస్‌లో ఇష్టారాజ్యంగా లీజ్ అగ్రిమెంట్
- నాలుగేళ్లుగా రగులుతున్న అద్దె చిచ్చు
- పాత నిబంధనలకు పాతర
- అధికారులు, పాలకవర్గం ఏకపక్ష ధోరణి

హుజూరాబాద్, మే 23: పట్టణ నడిబొడ్డున గల జిల్లా సహకార సంస్థ (డీసీఎమ్మెఎస్) షటర్ల కేటాయింపులో అటు పాలక వర్గం, ఇటు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి అద్దె పెంపు, కాలపరిమితిని కుదిస్తున్నారు. షటర్లు పొందినవారు ఇతరులకు కిరాయికి ఇచ్చుకుంటే అగ్రిమెంట్ క్యాన్సల్ చేస్తామని బెదిరింపులకు దిగుతున్నారు.

పాత నిబంధనలకు పాతర

హుజూరాబాద్‌లో డీసీఎమ్మెఎస్ వ్యాపార వాణిజ్య సముదాయాలకు సంబంధించి 1999లో 120, 2016లో 50 షటర్లు నిర్మించింది. వీటిని బహిరంగ వేలం ద్వారా ఆసక్తి గల వారికి కిరాయికి ఇస్తున్నారు. మొదట్లో ఐదేండ్ల కాలపరిమితితో షటర్లను లీజుకు ఇచ్చేవారు. లీజుదారుల వద్ద డిపాజిట్లు తీసుకొని అగ్రిమెంట్ చేసేవారు. అయితే పాత నిబంధనల ప్రకారం ప్రతిఐదేండ్లకు 20 శాతం అద్దె పెంచాలని నిర్ణయించారు. వారు దక్కించుకున్న గదులను ఇతరులకు కిరాయికి ఇచ్చుకునే వెసులుబాటు కల్పించారు. కొత్తలో కిరాయికి తీసుకునేందుకు ఏవరూ ముందుకు రాకపోవడంతో ఈ అవకాశం ఇచ్చారు. ఇదంతా కలెక్టర్ల సమక్షంలోనే చేసేవారు. నాలుగేండ్ల కిందటి వరకు ఈ నిబంధనలను పక్కాగా పాటించారు. అయితే ఇప్పుడు డీసీఎమ్మెస్ నిర్మించిన షటర్లకు డిమాండ్ పెరిగింది. ఇదే అదనుగా అధికారులు కొత్త రూల్స్‌కు తెరలేపారు. ఐదేండ్ల అగ్రిమెంట్‌ను రెండేండ్లకు కుదించారు. 20 శాతం పెంచాల్సిన అద్దెను ఇష్టారాజ్యంగా పెంచుతున్నారు. షటర్లు దక్కించుకున్నవారు ఇతరులకు కిరాయి ఇవ్వవద్దని బెదిరిస్తున్నారు. ఒకే బ్లాకులో వేర్వేరు అద్దెతో షటర్లను అప్పగిస్తున్నారు. ఉదాహరణకు సీ బ్లాక్‌లో 2016లో కొంచెం అటుఇటుగా అన్నింటికీ రూ.700 గదుల కిరాయి ఉండేది. 2020లో 26వ నంబరు షటరుకి రూ.1500 కిరాయి, 24వ నంబరు షటరుకి రూ.4 వేలు, 27వ నంబరు షటరుకి రూ.6 వేలు కిరాయిగా ఒప్పంద పత్రంలో రాయించుకొన్నారు. ఈ బ్లాకులో ఒకే రకం పొడవు వెడల్పు కొలతలున్న షటర్లకి వేర్వేరుగా అద్దెలుండడం ఏంటని షటర్ల యజమానులు ప్రశ్నిస్తున్నారు. అలానే ఏ, బీ ఇతర బ్లాకుల్లో కూడా కిరాయిల్లో తేడాలున్నాయని పేర్కొన్నారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని లీజుదారులు కోరుతున్నారు.

అధికారుల తీరుతో చిచ్చు..

లీజుదారుల అద్దెను ఇష్టారాజ్యంగా పెంచుతున్న డీసీఎంఎస్ అధికారులు, లీజుదారులు కిరాయిదారుల రెంట్‌ను పెంచేందుకు మాత్రం ఒప్పుకోవడంలేదు. ఎవరైనా వారి మాట వినకుండా అద్దెను పెంచితే కిరాయికి ఉన్నవాళ్లకే అగ్రిమెంట్ చేస్తున్నారు. నాలుగేండ్ల నుంచి ఈ విధంగా వ్యవహరిస్తున్నారు. అధికారుల వైఖరితో ఇటు లీజుదారులు, కిరాయిదారుల మధ్య చిచ్చురగులుతున్నది. ఈ విషయంలో లీజు దారుడు తనకు జరిగిన అన్యాయంపై డీసీఎమ్మెస్ అధికారులపై డీసీవోకు ఫిర్యాదు చేశాడు. దీనికి స్పందించిన డీసీవో విచారణకు ఆదేశించారు.

అద్దె పెంపుతో గందరగోళం

డీసీఎమ్మెస్ అధికారులు రూల్స్‌కు విరుద్ధంగా అమాంతం అద్దె పెంచడంతో గందరగోళం మొదలైంది. వేలంద్వారా షటర్లు దక్కించుకున్నవారు కొందరు సొంతంగా వ్యాపారం పెట్టుకుంటున్నారు. నిబంధనలను ఉల్లంఘించి 15 నుంచి 50 శాతం అద్దె పెంచినా కిమ్మనకుండా చెల్లిస్తూవస్తున్నారు. అయితే 2020లో ఏకంగా ఆరు రెట్లు పెంచడం విమర్శలకు తావిచ్చింది. పాత లీజుదారులు తిరిగి ఒప్పందం చేసుకోవడానికి ముందుకు రాలేదు. దీంతో డీసీఎంఎస్ పాలకవర్గం షటర్లలో ఎవరైతే అద్దెకు ఉంటున్నారో అట్టి వాళ్ల పేరు మీద బలవంతంగా ఒప్పందం చేసింది. కనీసం నోటీసులు ఇవ్వకుండా అంటగట్టింది. కొందరు మాత్రమే తిరిగి అగ్రిమెంట్ చేసుకోగా 22మంది తిరస్కరించారు. దీంతో అధికారులు తమ మాట వినడంలేదని కిరాయిదారుల పేరిట అగ్రిమెంట్ చేసింది. దీంతో పాత యజయానులు గొడవ దిగడంతో కొత్త వాళ్లను నయాన్నో భయాన్నో ఒప్పించి వారి పేరు మీదకి మార్చారు. పాత వాళ్లు పదుల సార్లు డీసీఎమ్మెఎస్ చుట్టూ తిరగడం...రేపు మాపు అంటూ నెట్టుకుంటూ రాగా... కొత్త వాళ్ల రెండేళ్ల కాలపరిమితి దాటడంతో వారిని పక్కన పెట్టి తిరిగి పాత యజమానుల పేరు మీద ఒప్పందం చేశారు. అయితే షటర్లలోఅద్దెకు ఉన్న వారి పేరు మీద డీసీఎమ్మెస్ చేసిందో సదరు వ్యక్తులు పాత వాళ్ల పేరు మీద చేసినంత చేసిన మాత్రనా షటర్లను ఖాళీ చేసేది లేదన్నారు. తలాతోక లేకుండా కిరాయిలు పెంచడం...ఇష్టమొచ్చినట్లు వ్యవహరించడంతో డీసీఎమ్మెఎస్ సమస్యను పరిష్కరించడం సవాల్‌గా మారింది. విచిత్రమేమిటంటే ఆ రెండేళ్లు పాత యజమానులకు కిరాయి కూడా రాకకపోవడంతో వాటినే నమ్ముకున్న బతుకున్న వాళ్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇదిలా ఉంచితే ఈ విషయం ఠాణా చేరిపాత యజమానులు తమకు న్యాయం చేయాలని వేడుకున్న సందర్భాలున్నాయి. డీసీఎమ్మెస్ చేసిన పనికి కిరాయికున్న వ్యక్తులు రోడ్డున పడాల్సివచ్చింది.

పాలకవర్గం నిర్ణయం మేరకే అద్దె పెంచాం

పాలకవర్గం నిర్ణయం మేరకే షట్టర్ల అద్దె పెంచాం. 22మంది అగ్రిమెంట్ విషయంలో వాళ్లు పెంచిన అద్దె ప్రకారంగా చేసుకోలేదు కనుకనే కిరాయికి ఉన్నోళ్లకు చేశాం. ఇదీ కూడా పాలకవర్గం నిర్ణయం మేరకు చేశాం. మేం ఎవరికీ అన్యాయం చేయలేదు.

-వెంకటేశ్వర్ రావు(బిజినెస్‌మేనేజర్, డీసీఎమ్మెస్)

నాకు అన్యాయం జరిగింది..

నేను డీసీఎమ్మెస్ షట్టర్లను నిర్మించేటప్పుడు వేలంలో బీ బ్లాకులో రెండు షటర్లను

వృద్ధాప్యంలో కిరాయితో పొట్ట గడుపుకోవచ్చని తీసుకొన్నాను. ఓ రోజు నన్ను కరీంనగర్ ఆఫీసుకు పిలిపించి రూ. 700 ఉన్న కిరాయిని 2021లో రూ.3వేలు పెంచుతామని చెప్పారు. బతిమాలిన వినకుండా రెండేళ్ల పరిమితితో నా రెండు షటర్లు అగ్రిమెంట్ చేశారు. ఇదేందని అడిగితే మా ఇష్టం, అడగటాని నీవు ఎవరని ప్రశ్నించారు. నేను ఏడ్చుకుంటూ ఇంటికి వచ్చిన. ఆ తర్వాత అప్పటి మంత్రి గంగుల కమాలాకర్ దగ్గరికి వెళ్తే వాళ్ల అగ్రిమెంట్ ముగిసిన తర్వాత నా పేరు మీద చేశారు.

-వెంకటనారాయణ (లీజుదారుడు)

ఇతరుల పేరుమీద చేశారు..

నేను ఏ బ్లాకులో ఒక షటర్‌ను గ్రౌండ్‌ఫ్లోర్‌లో రూ.4.55లక్షలలో 1999లో వేలం పొందాను.

అపుడు అధికారులు కింద ఎవరు ఉన్నారో పైన కూడా వాళ్లే ఉండాలని బలవంతం చేస్తే రూ.లక్ష చెల్లించి తీసుకున్న. అయితే పై షటరు కిరాయి మొన్నటి రూ.2500 ఉండగా రూ.5వేలు చెల్లించేందకు అగ్రిమెంట్ చేసుకుంటానని చెప్పిన. నాకు తెలియకుండా అందులో ఉన్నోళ్లకు రెండు నెలల క్రితం అగ్రిమెంట్ చేశారు. ఇదేంటని అడిగితే దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరిస్తున్నారు. కలెక్టర్ జోక్యం చేసుకొని న్యాయం చేయాలి.

- మురికి అనిల్ కుమార్ (లీజుదారుడు)

రవ్వా శ్రీహరి జీవన సాఫల్య పురస్కారానికి నలిమెల

కమాన్‌చౌరస్తా, మే 23 : ఆచార్య రవ్వా శ్రీహరి సంస్కృతాంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో అందించే ఆచార్య రవ్వా శ్రీహరి జీవన సాఫల్య పురస్కారానికి బహుభాషా వేత్త నలిమెల భాస్కర్ ను ఎంపిక చేసినట్లు సంస్థ కార్యదర్శి డా క్టర్ అప్పం పాండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మే 26న తెలుగు విశ్వవిద్యాలయంలో పురస్కారంతో పాటు రూ. 50 వేల నగదు ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా పలువురు సాహితీవేత్తలు అన్నవరం దేవేందర్, కూకట్ల తిరుపతి, పొ న్నం రవిచంద్ర, గాజుల రవీందర్, నంది శ్రీనివాస్ భాస్కర్‌కు అభినందనలు తెలిపారు.

నేడు విద్యుత్ అంతరాయం

ముకరంపుర, మే 23: నగరంలోని పలు ప్రాంతాల్లో మరమ్మతులు, లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ల భిగింపు పనులు చేపడుతున్నందున శుక్రవారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-2 డీఈ సుధీర్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9.30 నుంచి 10.30గంటల వరకు వెంకటేశ్వర కాలనీ, రామచంద్రపురం కాలనీ,ఎర్రగుట్ట కాలనీ, వాసుదేవా కాలనీ, శ్రీ రామా కాలనీ, ఉదయం 8.30నుంచి 11గంటల వరకు సంతోష్ నగర్, విద్యా నగర్, బాలాజీ సూపర్ మార్కెట్, సెయింట్ జాన్స్ స్కూల్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు.

శాలపల్లిని ప్రత్యేక పంచాయతీ చేయాలి

హుజూరాబాద్ రూరల్,మే23: మండలంలోని చెల్పూర్ రెవెన్యూ గ్రామ శివారులో గల శాలపల్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. గురువారం హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబుకు వినతి పత్రం అందజేశారు.

రేషన్ బియ్యం పట్టివేత

సైదాపూర్, మే23: మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామశివారులో 26క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టుకున్నట్లు ఎస్ఐ ఆరోగ్యం తెలిపారు. గురువారం తెల్లవారుజామున పెట్రోలింగ్ చేస్తుండగా వెంకటేశ్వర్లపల్లి శివారులో టాటఏస్ వాహనం వదిలి వెళ్లారు. వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 26 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉండడంతో వాటిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి వాహననంబర్ ఆదారంగా దర్యాప్తు కేసు నమోదు చేశారు. చిగురుమామిడి మండలం బొమ్మనపల్లికి చెందిన పెద్ద బత్తుల కుమార్ వద్ద నుండి రేషన్‌బియ్యాన్ని భీందేవరపల్లి మండలం ముల్కనూరుకు వల్లెపు అ నిల్ తరలిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు.

సమావేశం వాయిదా

వీణవంక, మే 23: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరంలేక వాయిదావేసినట్లు ఎంపీపీ ముసిపట్ల రేణుక- తిరుపతిరెడ్డి తెలిపారు. కేవలం ఇద్దరు ఎంపీటీసీలు, మండల కో ఆప్షన్ మెంబర్ హాజరుకాగా కోరం లేనందున వాయిదావేస్తున్నట్లు, మరలా సమావేశాన్ని నిర్వహించే తేదీని ప్రకటిస్తామని ఎంపీడీవో శ్రీధర్ తెలిపారు.

రంగపేటలో సర్వే

మానకొండూర్ రూరల్, మే 23: వెల్ది రెవెన్యూ గ్రామ పరిధిలోని రంగపేట గ్రామ శివారులో సర్వే నంబర్లు 960, 961లలో ఉన్న మండల కుంటను గ్రామానికి చెందిన దొండపాటి రవీందర్ రెడ్డి మరి కొంత మంది పూడ్చివేస్తున్నట్లు గామస్తులు తహసీల్దార్ సీహెచ్ రాజుకు ఫిర్యాదు చేశారు. దీంతో గురువారం తహసీల్దార్ ఆదేశాల మేరకు గిర్దావార్ ప్రవీణ్‌తో పాటు మండల సర్వేయర్ మౌనిక రెవెన్యూ సిబ్బందితో కలిసి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆర్ఐకి వివరాలు ఇచ్చారు.

భూ నిర్వాసితుల ఖాతాల్లో నగదు జమ

కరీంనగర్ రూరల్: మే 23: ఇరుకుల్లలో జరుగుతున్న నేషనల్ హైవే రోడ్డు నిర్వాసితుల రైతుల బ్యాంకు ఖా తాల్లో అధికారులు డబ్బులు జమ చేశా రు. బుధవారం జాతీయ రహదారి ని ర్మాణం కోసం సేకరించిన తమ భూ ము లకు పరిహారం చెల్లించాలని రైతులు డి మాండ్ చేశారు. అధికారులు అక్కడికి చే రుకుని నేడు జమచేస్తామని హామీ ఇచ్చారు.

రోడ్డు ప్రమాదం

శంకరపట్నం, మే 23: మండలంలోని ఆముదాలపల్లి లో కారు-బైకు ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పుట్టపాక సమ్మయ్య వ్యక్తిగత పనిపై ఇంటి నుంచి మోపెడ్‌పై అంబేద్కర్ కమ్యూనిటీ భవనం వైపు వస్తుండగా వీణవంక మండలం నర్సింగాపురం గ్రామానికి చెందిన వ్యక్తులు ఓ కారులో వస్తుండగా ఆముదాలపల్లి వద్ద మోపెడ్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో సమ్మయ్య రోడ్డుపై పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

చొప్పదండి,మే 23: మండలంలోని రాగంపేటలో అధిక సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లను బిగించి కరెంట్ సమస్య పరిష్కారించాలని విద్యుత్ శాఖ ఎస్ఈ గంగాధర్‌కు ఎంపీటీసీ సభ్యులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరుచూ కరెంట్ సరఫరాలో అంతరాయం కలుగుతుండడంతో ప్రజ

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ప్రభుత్వ దవాఖానకు నిరంతర కరెంట్

అధికారులతో చర్చిస్తున్న ఎస్ఈ గంగాధర్

ముకరంపుర, మే 23: ప్రభుత్వ దవాఖానకు నిరంతర కరెంట్ సరఫరాకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ గంగాధర్ అన్నారు. దవాఖాన సూపరింటెండెంట్ వీరారెడ్డితో కలిసి ప్రభుత్వ దవాఖాన, మాతా శిశు కేంద్రానికి విద్యుత్ సరఫరా తీరును గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో కరెంట్ కట్ కాకుండా మూడు సబ్ స్టేషన్ల నుంచి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గతంలో కేవలం అంబేద్కర్ నగర్ సబ్ స్టేషన్ నుంచి మాత్రమే సరఫరా ఉండగా అదనంగా 33/11కేవీ టవర్ సర్కిల్, వావిలాలపల్లె సబ్ స్టేషన్ల నుంచి ప్రత్యామ్నాయ సరఫరా ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయన్నారు. దవాఖాన సరఫరాకు ఇబ్బంది లేకుండా అంతర్గతంగా చేపట్టాల్సిన చర్యలు, జనరేటర్లు, లైన్ల మెయింటెనెన్స్ గురించి సూపరిండెంట్ కు వివరించారు. టౌన్ డీఈ రాజం, ఏడీఈ సాయినేని నరేందర్, ఏఈ శ్రీనివాస్ ఉన్నారు.

విద్యార్థుల యూనిఫాంలు నాణ్యతతో కుట్టాలి

చొప్పదండిలో యూనిఫాం కుట్టు కేంద్రంలో మెప్మా సంచాలకులు స్వరూపారాణి

చొప్పదండి,మే23: ప్రభుత్వం చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భా గంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల యూనిఫాంలు నాణ్యతతో కుట్టించాలని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కరీంనగర్ సంచాలకులు స్వరూపరాణి అధికారులకు సూచించారు. గురువారం మున్సిపల్ కమిషనర్ నాగరాజుతో కలిసి చొప్పదండి పరిధిలో నియూనిఫారం కుట్టు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం విద్యార్థుల యూనిఫాంలు తయారు చేయాలన్నారు. అనంతరం పురపాలక సం ఘం చొప్పదండి కార్యాలయంలో పట్టణ ఆర్పీలతో సమావేశమై మెప్మా కార్యాకలపాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా డీసీఎం వాణి , ఏడీసీం మానస మెప్మా ఆర్పీలు ఉన్నారు.

కరెంట్ షాక్‌కు తల్లీకూతుళ్లు బలి

రాంనగర్, మే 23: ఇటుకబట్టీలో కూలీలుగా పని చేసే ఇద్దరు తల్లీకూతుళ్లు కరెంట్ షాక్‌కు బలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఒడిశాకు చెందిన విద్యాధర్ బిందానికి ఇద్దరు భార్యలు. మొదటి భార్య చింత కుంటలోని ఇటుకబట్టీలోనే ఉంటూ అక్కడే ఆమె కూతురు బాబీ బిందాని (18), కొడుకు దశరథ్ బిందానితో ఉంటున్నది. విద్యాధర్ చిన్న భార్యతో కలిసి వేరే ఇంట్లో ఉంటూ వేరే ఇటుక బట్టీలో పని చేసుకుంటున్నాడు. బుధవారం రాత్రి పనులకు వెళ్లి వచ్చిన బేని బిందాని ఇం ట్లో నిద్రించగా ఉదయమే సమీపంలో ఉండే జగన్నాథ్ నిద్రలేపేందుకు వెళ్లాడు. తలుపు తట్టగా వి ద్యుత్ షాక్ రాగా వెంటనే కేకలు వేసి విద్యాధర్‌కు సమాచారం ఇచ్చాడు. అక్కడికి చేరుకున్న విద్యాధర్ కరెంటు వైర్లు తొలగించి లోనికి వెళ్లి చూడగా బేని బిందాని, కూతురు బాబి బిందాని మృతి చెంది ఉన్నారు. పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం కోసం కరీంనగర్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాంబమూర్తి తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు దుర్మరణం

జమ్మికుంట, మే23: జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన వేల్పుల శ్రీనివాస్(43) విద్యుదాఘాతంతో దుర్మరణం చెందాడు. పట్టణ సీఐ వీ రవి తెలిపిన వివరాల ప్రకారం.. విలాసాగర్‌కు చెందిన శ్రీనివాస్ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. బుధవారం రాత్రి గాలివాన బీభత్సానికి తన ఇంటికి సంబంధించిన విద్యుత్ సర్వీస్ వైరులూజ్ అయి కిందికి వేలాడుతున్నది. గమనించిన శ్రీ నివాస్ కర్ర సాయంతో సరిచేసే క్రమంలో లూ జుగా ఉన్న సర్వీస్ వైరు తెగి, శ్రీనివాస్‌పై పడ్డది. కరెంట్ సరఫరా ఉండడంతో షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీనివాస్‌కు భార్య మల్లేశ్వరి, ఇద్దరు బిడ్డలు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ రవి చెప్పారు.

టీ-20 జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

టీ-20 జట్టు ఎంపిక పోటీలకు స్పందన

కొత్తపల్లి, మే 23 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో ఈనెల 24 నుంచి ప్రారంభమయ్యే టీ20 ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక పోటీలకు క్రీడాకారుల నుంచి విశేష స్పందన లభించింది. సెయింట్ ఆల్ఫోన్స్ క్రీడామైదానంలో గురువారం నిర్వహించిన పోటీల్లో సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల నుం చి సుమారు 150 మందికిపైగా క్రీడాకారులు పాల్గొన్నారు. బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో పోటీలు నిర్వహించిన ప్రతిభ చూపిన 15 మంది క్రీడాకారులను ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. సిద్ధార్థ్‌రెడ్డి, ఎండీ షానవాజ్, టీ రాజు, డీ శ్రీకాంత్, ఏ రాజు, ఇర్షాద్ ఖాన్, రిత్విక్ సూర్య, రిష్యంత్‌గౌడ్, ఎండీ కమ్రాన్, అక్రమ్, అర్షద్, నితిన్‌రెడ్డి, టీ రిత్విక్, వంశీ, టీ రవితేజ ఎంపికైనట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్లు మహేందర్‌గౌడ్, పీ మనోహర్‌రావులు పేర్కొన్నారు.

జాతీయ కరాటేకు దమ్మిక కాయ్ క్రీడాకారులు

ఎంపికైన క్రీడాకారులు

కొత్తపల్లి, మే 23 : గోవాలో ఈనెల 25, 26వ తేదీల్లో జరుగనున్న జాతీయస్థాయి కరాటే పోటీలకు నగరంలోని దమ్మిక కాయ్ షిటోరియా కరాటే అకాడమీకి చెందిన పలువురు క్రీడాకారులు ఎంపికైనట్లు చీఫ్ ఆర్ ప్రసన్నకృష్ణ పేర్కొన్నారు. అండర్-14 కుమిటి విభాగంలో మధు శ్రీ, త్రితిక్ నందన్, ఆదిత్యసాయి, అండర్-14 పై విభాగంలో కటాస్, కుమిటీలో జే శ్రీచరణ్, బీ మణితేజ, ఎంపికయ్యారు. వీరిని రాష్ట్ర కరాటే సంఘం అధ్యక్షుడు ఈ శ్రీనివాస్, దమ్మిక కాయ్ అకాడమీ అధ్యక్షుడు ప్రసన్న కృష్ణ, ప్రధాన కార్యదర్శి బండారి సంతోష్, కోచ్ ఏ వినోద్ అభినందించారు.

రోడ్డు వెడల్పునకు ప్రజలు సహకరించాలి

శంకరపట్నం, మే 23: మండలంలోని తాడికల్‌లో రోడ్డు వెడల్పునకు ప్రజలు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి సమ్మ రాజేశ్వ ర్ కోరారు. గ్రామం గుండా కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారి వెళ్తుండగా ప్రస్తు తం రోడ్డు ఆక్రమణలతో ఇరుకుగా మారిందన్నారు. దీంతో ఇటీవల తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. రోడ్డు మధ్య నుంచి 100 ఫీట్ల వెడల్పు ఉండేలా రోడ్డు విస్తరణకు అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా నిర్ణీత పరిధి దాటి రోడ్డు పైకి విస్తరించిన షాపులు, హోటళ్లు, తోపుడు బండ్లు, టేలాలు తొలగించనున్నట్లుచె ప్పారు. ఈ మేరకు 42 మందికి నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఇక్కడ కారోబార్ రాణవేని ఓదెలు ఉన్నారు.

ఇంటి యజమానికి నోటీసు ఇస్తున్న కార్యదర్శి

కులగణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

తెలంగాణచౌక్, మే 23: కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రెస్‌భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. బీసీ కుల గణన చేపడతామని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్రంలో బీసీలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థిక ఎదుగుదల స్థానిక సంస్థల రిజర్వేషన్లతోనే సాధ్యమనే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిగిణలోకి తీసుకుంటుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై జిల్లా కేంద్రంలో ఈ నెల 30న సెమినార్ నిర్వహించి అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి కోడూరి పర్శరాం గౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్, నాగుల కనకయ్య గౌడ్ జిల్లా అధ్యక్షుడు, రాచమల్ల రాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర కార్యదర్శి, నారోజు రాకేష్ చారి విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, కాయితోజు బ్రహ్మచారి జిల్లా ఉపాధ్యక్షుడు, బోయిని ప్రశాంత్ పాల్గొన్నారు.

అన్యాయం చేస్తే ఊరుకోం..

గన్నేరువరం,మే23: బీసీల రిజర్వేషన్లు తేలిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంప వెంకన్న డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరిగితే సహించబోమని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తే బీసీలందరం ఏకతాటి పై వచ్చి నిలదీసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.

భూమి విక్రయిస్తానని మోసం

- రూ.36 లక్షలు దోపిడీ
- ఇద్దరిపై కేసు నమోదు
- ఒకరి అరెస్ట్.. జైలుకు తరలింపు

రాంనగర్ మే 23 : భూమిని విక్రయిస్తానని ఒకరిని మోసం చేసి రూ.36 లక్షలు దోపిడీ చేసిన ఘటనలో పోలీసులు ఒకరిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొత్తపల్లి మండలకేంద్రానికి చెందిన కూరపాటి వెంకటేశ్ తన అనుచరుడు రాజుతో కలిసి కరీంనగర్‌రూరల్ ఇరుకుల్ల లో 43 గుంటల భూమిని విక్రయిస్తానని డాక్టర్ ప్రవీణ్ సింగ్ నాయక్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ మేరకు వివిధ సందర్భాల్లో డాక్టర్ నుంచి రూ.36 ల క్షలు వసూలు చేసి భూమిని రిజిస్టర్ చేయకుండా వాయిదా వేస్తూ వచ్చాడు. దీంతో చి వరకు డాక్టర్ ప్రవీణ్‌సింగ్ నా యక్ పోలీసులను ఆశ్రయించి, కూరపాటి వెంకటేశ్, రా జుపై ఫిర్యాదు చేయగా ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టి వెంకటేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఉపాధి కూలీలకు పే స్లిప్పులు అందించాలి

కలెక్టరేట్, మే 23: ఉపాధి కూలీలకు పే స్లిప్పులు అందించాలని, తెలంగాణ ఉపాధి కూలీల సంఘం జిల్లా అధ్యక్షుడు వీరగోని రఘుపతి గౌడ్ డిమాండ్ చేశారు. నగరంలోని కోతిరాంపూర్‌లో గల ఆ సంఘం జిల్లా కార్యాలయంలో గురువారం సంఘ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేస్లిప్పులు అందజేయకుండా, నేరుగా వారి ఖాతాల్లో కూలీ డబ్బులు జమచేస్తుండటంతో, రోజువారీగా వేతనం ఎంత జమవుతుందో తెలియని పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. కేంద్రం ఉపాధి హామీ చట్టంలో అనేక మార్పులు, చేర్పులు చేస్తూ కూలీలను పనికి దూరం చేస్తోందని విమర్శించారు. గతంలో వారం వారం కూలీల ఖాతాలో ఉపాధి హామీ డబ్బులు జమయ్యేవని, ప్రస్తుతం నెలలు గడుస్తున్నా జమకావడం లేదన్నారు. వేసవి భత్యం కూడా రెండేళ్లుగా ఎత్తేసిందని, కూలీలకు లబ్ధి కలిగించే నిబంధనలు తొలగించడం మూలంగా వారిపై అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.